# ఆ క్షణంలో...

- ఎన్.బి. రామారావు

వీరబాబు కోట్ల ఆస్థికి అధిపతి! పెళ్ళయింది. భార్య అందమైంది. ఒక్కడే కొడుకు. ముద్దులొలికే ఆ కొడుకు వయసు అయిదేళ్ళు. వీరబాబు డబ్బులో పుట్టాడు. డబ్బులో పెరిగాడు. డబ్బు లోనే బ్రతుకుతు న్నాడు. అతడికి స్వం తంగా ఫ్యాక్టరీలు న్నాయి. పెద్ద పెద్ద వ్యాపారాలున్నాయి. ఖరీదైన కార్లున్నాయి. విలువైన భవంతులు న్నాయి. నగరంలో నలు గురూ గుర్తించేలా పేరు ప్రఖ్యాతు లున్నాయి. దేశ రాజధాని వరకూ పరపతీ పలుకుబడులున్నాయి.





ఈ లోకంలో మనిషి డబ్బుతో పొందగలిగే అన్ని సుఖసౌఖ్యాలు అతడు పొందగలుగు తున్నాడు.

వీరబాబు ఎప్పుడు చూసినా యమాబిజీ మనిషి. వీరబాబు పర్సనల్ సెక్రటరీని కలసి వీరబాబు దినచర్యకు వాకబు చేస్తే, నిమిషాన్ని కూడా లెక్కించి పని కల్పించి పక్కా చేసిన వైనం స్పష్టమౌతుంది! పరుగోపరుగు! అతడు లేచింది మొదలు పడుకునే వరకూ ఒక్కటే పరుగు. వత్తిడే వత్తిడి. నిముషనిముషానికి అతడికి పనుల వత్తిడి.

కట్టుకున్న భార్యతో కూడా అప్పుడప్పుడూ పడక మంచం మీద తప్పా, మరెప్పుడూ పట్టుమని పది నిమిషాలు మనస్సు పంచుకుని మాట్లాడే వీలు చిక్కదు. ఎప్పుడైనా తన అయిదేళ్ళ ముద్దుల కొడుకు ఎదురుపడి నవ్వితే 'హలో మైడియర్ బోయ్'.... అంటూ బుగ్గ మీద ఓ చిన్న చిటుక వేసి ముందుకు సాగిపోవాలే తప్ప, ఆ చిన్నపిల్లాడి ముఖంలో ఆ క్షణంలో వెలిగి ఆరిపోయిన ఆనందాన్ని చూసే వీలు చిక్కదు. అంతటి యమా బిజీ జీవితం అతడిది.

ఏ పనీ లేనివాడు రోజును రోజుగానే భావిస్తాడు. ఓ పూట పని ఉన్న వాడు రోజుకి రెండు పూటలు అని గుర్తి స్తాడు. గంట గంటకూ పనున్నవాడు రోజుకు



## సల్మాన్, కత్రీనాల పెళ్ళి జరిగినట్లా? లేనట్లా?

**బా**డీఖాన్ సల్మాన్‌ఖాన్, ఎన్నారై సుందరి కత్రీనాకైఫ్‌ల పెళ్ళి జరిగిందని బాలీవుడ్‌లో ఘంటాపథంగా చెబుతున్నారు. అందుకు కొన్ని సాక్ష్యాలు కూడా వారు చూపిస్తున్నారు. కత్రీనా 'మంచీ చెడుల'తో పాటు చిత్రాల ఎంపికలో కూడా ఆయనగారు కలుగజేసుకుంటుండడంతో పుకార్లకి మరింత బలం చేకూరినట్లయింది. వాళ్ళిద్దరూ ఇప్పటికే చాటుగా రిజిస్టర్ మేరేజ్ చేసుకున్నారని ఓ వినికిడి. ఈ పుకార్లను పట్టించుకోకుండా కత్రీనా మాత్రం మలేరియా జ్వరం కారణంగా సల్మాన్ చేత సపర్యలు చేయించుకుంటోందట!

ఇరవైనాలుగు గంటలు అని లెక్కిస్తాడు. నిమిష నిమిషానికి పనున్నవాడు ఏ భావమూ, ఏ గుర్తింపూ, ఏ లెక్కింపూ చూడకుండా కాలంతో పాటు పరిగెత్తుతూనే ఉంటాడు.

కాలాన్ని గుర్తెరిగి పరిగెత్తేవాడు కాల పురుషుడైతే, కాలంతో పాటు పరిగెత్తేవాడు కలి కాల పురుషుడు!

కాలంతో పాటు పరిగెత్తే కలికాల పురుషుడు జీవితంలో చాలా కోల్పోతాడు!

మొదట తన మనసును కోల్పోతాడు! తర్వాత బంధాల్ని కోల్పోతాడు! ఆ తర్వాత జీవిత పరిపూర్ణతనే కోల్పోతాడు.

చిట్ట చివరికి ఏ స్పందనా లేని శూన్యమల్లే ఒంటరిగా మిగిలిపోతాడనుకున్నప్పుడు తన అంతరంగంలో ఏదో తెలియని అసంతృప్తి! పట్టి చూస్తే వాటి వెనక లీలగా కన్పించి, తర్వాత చిత్రమై, ఆ తర్వాత పెనుచిత్రమై తన మొత్తాన్ని ఆక్రమించుకునే భయంకరమైన ఒంటరితనపు భావ వేదన!

తనలోకి తానై చూసుకుంటున్న ఆ కాసేపూ అతడి అంతరంగంలో దుఃఖ దుందుభులు మ్రోగుతాయి! మృత్యునాదాలు విన్పిస్తాయి! ఆ క్షణాల్లో అతడు నరకయాతన అనుభవిస్తాడు.

అన్ని బలాలూ ఉండి, అన్ని సుఖసౌఖ్యాలు అనుభవిస్తున్న తనలో అంతు చిక్కని ఈ వేదనెందుకు? ఈ ఒంటరితనపు భావనెందుకు? ఈ ప్రశ్నలు అతడు తనలోకి తానై చూసుకునేటప్పుడల్లా కలుగుతూనే ఉంటాయి.

కానీ కారణం అంతు చిక్కదు!

అందుకే అంత బాధను భరిస్తూనే తనలోంచి తాను బైటకి వచ్చేస్తాడు. కథ మామూలే!

పరకాయ ప్రవేశంలా మళ్లీ అతడు తన యమాబిజీ జీవితంలోకి దూరిపోతాడు!

అలాంటి అతడి యమా బిజీ జీవిత గమనానికి ఆ రోజు ఉదయం ఒక్కసారిగా సడన్ బ్రేక్ పడింది!

అతడి జీవితంలో ఊహించనంతటి ఖాళీ విరామం ఏర్పడింది!

కారణం – నగరమంతా 'కన్పిస్తే కాల్చివేత' ఉత్తర్వులు అమలు జరుగుతున్నాయి!

హిందూ–ముస్లింల మధ్య మతకల్లోలం మారణహోమం సృష్టించడం వల్ల ఏర్పడిన పరిస్థితి అది!

మతం చిచ్చుకు నగరం అంటుకుంది!

కనిపిస్తే కాల్చివేత!

మనిషిలో మతం రేపిన ఆవేశం తగ్గి, ఆలోచన పరిణతి చెందేవరకూ ఎక్కడి మనుషులు అక్కడే గప్‌చిప్!

వీరబాబు కూడా ఇంట్లోనే!

ఆ కాసేపటికే ఎస్పీకి ఫోన్ చేసి అడగనే అడిగాడు. "నేనోసారి బైటకి వెళ్ళాలి.... ముఖ్యమైన పనులుండిపోయాయి".

"సారీ, వీరబాబుగారూ... కుదర్దు. మీలాంటి వి.ఐ.పి.లు బైటకొస్తే మరీ ప్రమాదం. సంఘ విద్రోహశక్తులు బైట కాపు కాసి ఉన్నాయి. మీలాంటి వ్యక్తులు వాళ్ళ చేతుల్లో పడితే వదలరు. దయచేసి ఒక్కరోజు ఆగండి. పరిస్థితి చక్కబడొచ్చు...." అన్నాడు ఎస్పీగారు.

ఆ కారణంగా వీరబాబు ఇంట్లోనే ఉండిపోవలసి వచ్చింది!

లంకంత ఆ భవంతిలో తనతోపాటు భార్య, పిల్లాడు, వంటవాడు, తోటమాలి గుర్ఖా... అంతే! ఆ రోజు ఆ భవంతిలో

## మీకు తెలుసా?

* ముగిసిన 2003 సంవత్సరంలో మనదేశం 1905.8 కోట్ల విలువ కలిగిన 2,46,566 టన్నుల సుగంధ ద్రవ్యాలను విదేశాలకు ఎగుమతి చేసింది.

* ప్రపంచంలోనే అత్యున్నత శిఖరంగా పేరొందిన ఎవరెస్టును, కేవలం 8 గంటల 10 నిమిషాల్లో అధిరోహించి, అత్యంత వేగంగా అధిరోహించిన వ్యక్తిగా 'పెంబా దోర్జిషెర్పా' సరికొత్త రికార్డు సృష్టించాడు.

* ప్రపంచ వ్యాప్తంగా గల వెబ్‌సైట్స్ నుండి విశ్వసుందరి ఐశ్వర్యారాయ్ చిత్రాలు 59,10,884 సార్లు డౌన్‌లోడ్ చేసి ఉపయోగించుకోవడం జరిగింది.

* అమెరికన్ సేనలకు నిర్వహణాత్మక సేవలు సహకారం అందిస్తున్నందుకు ప్రతి నెలా పాకిస్తాన్‌కు అమెరికా వంద మిలియన్ డాలర్లు చెల్లిస్తోంది.

* ఇంతవరకూ చైనాలో ఎనిమిది లక్షల మంది ఎయిడ్స్ సోకినవారిని గుర్తించడం జరిగింది. 2010 నాటికి వీరి సంఖ్య పది లక్షలకు చేరవచ్చునని ఐక్యరాజ్యసమితి అంటోంది.

అంతకు మించిన జనసంచారం లేదు. రాకపోకలూ లేవు.

ఎప్పుడూ యమబిజీ జీవితాన్ని గడిపే వీరబాబు ఆ రోజు ఖాళీ, విరామాల మధ్య చిక్కుబడిపోయాడు.

ఉండలేక, వీరబాబు పని కల్పించుకొందామని తన గదిలో కూర్చుని ఫోన్లు ఎవరెవరికో చేశాడు. విషయాలు తెలుసుకున్నాడు. వివరాలు అందించాడు.

ఎంతసేపని ఫోన్లు చెయ్యగలడు! విసుగేసింది. వి.సి.డి. చూసాడు. వీడియో గేమ్ ఆడాడు. టేపు రికార్డు విన్నాడు.

ఎన్ని చేసినా ఎంతకీ టైము గడవదే!

అతడు గతంలో ఎప్పుడూ అనుభవంలోకి రాని విధంగా నిమిషాలు యుగాలై ఎదురు నిలుచున్నాయి.

రానురాను అతడి అంతరంగంలో చోటు చేసుకుంటున్న ఏదో తెలియని అలజడి, ఇంకేదో తెలియని అసంతృప్తి!

గభాలున సర్దుకున్నాడు. లేచి వెళ్ళి ఉల్లాసానికి రెండు పెగ్గులు మందేశాడు. ఐస్ ముక్కల మధ్య చల్లబడ్డ మందు అతడు గుండెల్ని వెచ్చబెట్టిందేగాని, అతడి అంతరంగంలో మెల్ల మెల్లగా చోటు చేసుకుంటున్న అలజడి తగ్గలేదు. అసంతృప్తి వీడలేదు!

సరికదా-అలజడి అంతరంగం మొత్తాన్ని లీలా చిత్రమైన ఒంటరితనపు భావావేదన ఆక్రమించేయడం మొదలెట్టింది.

దిగ్గున లేచాడు. అదుపు తప్పుతున్న తన అంతరంగాన్ని తన అదుపులో ఉంచుకునేందుకు దిక్కు తోచక అనాలోచితంగానో, అసంకల్పితంగానో వడివడిగా నడుచుకుంటూ భవంతిపై వరకూ వెళ్ళి ఓ చోట నుంచున్నాడు.

భవంతిపై నుండి... ఎత్తైన ఆ ప్రదేశం నుండి... పరిసరాలన్నీ పరిశీలనగా చూడసాగాడు.

అక్కడ్నుంచి నగరమంతా స్పష్టంగా కన్పిస్తోంది. జనసంచారం లేని నగరం!

రోడ్లన్నీ వెలవెలపోతున్నాయి!

అక్కడక్కడ మిలట్రీ పహరా! సైరన్ల మోత!!

మళ్లీ తన అంతరంగాన్ని కుదిపి కుదుపుతున్న అలజడి, అసంతృప్తి! పూర్తిగా కబళించేస్తున్న ఒంటరి తనపు భావ వేదన!

దుఃఖం దుందుభులు!!

మృత్యునాదాలు!!

నరకయాతన!!

భరించలేకపోయాడు. బాధతో నుదురు పట్టుకున్నాడు. వేదన భారంతో తల కాస్త కిందకి వాలింది.

ఎత్తైన ఆ భవంతిపై నుండి తలవాల్చి క్రిందకి చూస్తే క్రింద భార్యా, పిల్లాడు!

పచ్చని లాన్‌లో ముచ్చటగా ఇద్దరూ ఒక్కటై ఆడుకుంటున్నారు. అందమైన తన భార్య కళ్ళకు గుడ్డ కట్టుకుంది. ముద్దులొలికే తన కొడుకు తల్లిని ముట్టుకుంటూ దూరంగా పరుగు తీస్తున్నాడు. కన్పించకుండా తనని తాకుతున్న తన కొడుకును పట్టుకునేందుకు తన భార్య అటూ ఇటో కదలాడుతోంది. ఆ ఇద్దరి ముఖాల్లోనూ ఆనందం, సంతోషం! ఆ పచ్చని లాన్ నిండా వారి నవ్వులు పువ్వులై పరచుకుంటున్నాయి!

ఆ దృశ్యం చూసిన వీరబాబు ఖిన్నుడయ్యాడు. ఆ అపురూప దృశ్యం చూస్తూ అనాలోచితంగానే ఊహల్లోకి జారాడు!

### గురుదేవో మహేశ్వరః

## మీ సమస్యలకు పరిష్కారాలు

**"వేమనారాధ్యస్వామి"**

***నా శేష జీవితం ఎలా ఉండగలదు? ఒక ట్యుటోరియల్ సంస్థ ఏర్పాటు గురించి చేయు ప్రయత్నము ఫలించునా? అయినచో నివాస ప్రాంతమునకు ఏ దిక్కులో అవకాశము గలదు?***

**- జి. ప్రభాకరరావు, విశాఖపట్నం**

మీ శేష జీవితం ప్రశాంతంగా ఉండగల సూచనలు 25.10.2004 నుంచీ కనిపించగలవు. మీరు ఏర్పాటు చేయదలచిన ట్యుటోరియల్ సంస్థను ఏ దిక్కులో ఏర్పాటు చేసేది అప్పుడు మీకే తెలుస్తుంది. ఈలోగా మాత్రం ఎటువంటి ఆలోచనా చేయకండి. అప్పట్నుంచీ మూడు సంవత్సరముల పాటు, మీరు మీ జీవితంలో సాధించకుండా మిగిలిన పనులలో ముఖ్యమైన వాటిని సాధించడానికి మంచి అవకాశం. దైవాన్ని, ధర్మాన్ని నమ్ముకుంటే అవే అనుగ్రహిస్తాయి.

*ఈ శీర్షికకు ప్రశ్నలను పంపేవారు, తమ పేరు, చిరునామా, పుట్టిన తేదీ, సమయం, నక్షత్రం, నివసించే ప్రాంతం వివరంగా రాసి మాకు పంపండి. వారం వారం మీ ప్రశ్నలకు "వేమనారాధ్యస్వామి"గారు మీ సమస్యలకు ఉపాసనాబలంతో పరిష్కారాలు చెబుతారు.*

**- ఎడిటర్**

## వి'చిత్ర' వ్యాఖ్య పోటీ ఫలితం - 21

మేము ప్రారంభించిన వి'చిత్ర' వ్యాఖ్య పోటీలో మా ఊహకు మించి పాఠకులు పాల్గొని వ్యాఖ్యలు పంపారు. అందరికీ మా అభినందనలు. మాకు వచ్చిన (9-06-2004 సంచిక) వ్యాఖ్యలలో ఈ క్రింది వ్యాఖ్యను ఉత్తమంగా ఎన్నిక చేయడమైనది.



**" కమలాసను కోరికలే పురివిప్పాయి**
**కమల నేత్రి పరువమే పులకించగ"**

**పంపినవారు**

**పి. చంద్రమోహనరావు, అనంతపురం**

వీరికి ప్రియదత్త వారపత్రిక మూడు మాసాల పాటు అందజేస్తాము. **- ఎడిటర్**

అక్కడ... తన భార్య పిల్లాడుతో పాటూ.... తాను ఒకడై... అన్నీ మరచి... వారితో పాటుగా.... ఆనందంగా, సంతోషంగా ఆడుతూ పాడుతూ... కేరింతలు కొడుతూ...

ఆ ఊహకే అతడి అంతరంగం సంతోషంతో ఉక్కిరిబిక్కిరైంది!

ఆ క్షణంలో, శరీరంలో రక్తం పోటెత్తి అణువణువులోకి పాకింది!

ఆ క్షణంలో ఇన్నాళ్ళు అన్నీ ఉన్నా తాను కోల్పోయిందేమిటో అవగతం అయింది.

ఆ క్షణంలో, డబ్బు సంపాదనలోబడి ఈ యాంత్రిక జీవితంలో ఓ యంత్రమల్లే, ఏ బంధమూ లేకుండా బ్రతికేస్తున్న తన అవివేకానికి సిగ్గుపడ్డాడు. డబ్బు పెట్టి అన్నీ కొనగలం గాని అనుబంధాన్ని కొనలేం అనే నగ్న సత్యం జ్ఞప్తికి వచ్చింది.

ఆ క్షణంలో, తనకో భార్య ఉంది. ఓ పిల్లవాడున్నాడు. వాళ్ళు తన వాళ్ళు. తన మానసిక బంధాలు! తన రక్త బంధాలు! వాళ్ళతో తాను బ్రతకడం కాదు, వాళ్ళలో ఒకడై తాను బ్రతకాలి! తన వేదనైనా, ఆనందమైనా వాళ్ళతో కలిసి పంచుకోవాలి. అపుడే జీవితానికి పరిపూర్ణత చేకూరుతుంది అన్పించింది!

ఆ క్షణంలో, అతడి కళ్ళు వర్షించాయి!

చాలు, గడించిన డబ్బు చాలు!

చాలు, డబ్బు వల్ల వచ్చిన సుఖసౌభాగ్యాలూ చాలు!

ఇక ఇప్పుడు నిలుపుకోవలసింది జీవిత పరిపూర్ణత!

అలజడి, అసంతృప్తి లేని, ఒంటరితనపు జాడలేని పరిపూర్ణ జీవితం!


అంతే!

ఆ ఆలోచన పరిణతికి, ఆ భావావేశానికి ఉక్కిరిబిక్కిరై, ఎత్తు నున్న ఆ భవంతి పై నుండి జోరు జోరుగా క్రిందకు దిగుతూ, క్రింద పచ్చని లాన్‌లో ఆనందంతో సంతోషంతో కేరింతలు కొడుతూ ఆడుకుంటున్న భార్య పిల్లాడ్ని చేరుకోవాలని ఆతృతగా కదిలాడు వీర బాబు.

ఆ క్షణంలో వీరబాబు అంతరంగంలో చోటు చేసుకున్న అలజడి, అసంతృప్తి మెల్ల మెల్లగా ఇంకిపోతున్నాయి.

ఆ క్షణంలో, అతడి అంతరంగాన్ని ఆక్రమించుకున్న ఒంటరితనపు భావవేదన దూరం దూరంగా అదృశ్యమౌతోంది! ✠

## పాదరసం బొమ్మ



ఆరోగ్య మూలసూత్రం మార్పు
ఆహ్వానించతగ్గ అతిథి మార్పు
గాలి మారినా నీరు మారినా
సంపూర్ణ వాతావరణం మారినా
భౌతికకాయమే కాదు
అంతరంగం కూడా
ఆరోగ్యవంతమవుతుంది
సారవంతమయిన ఆలోచనలు
మొలకలెత్తుతాయి
చలనశీలత మనిషి నైజం
మార్పు ప్రగతికి మరో సోపానం
పరుగులిడే పాదరసం బొమ్మ
సమాజం
ఆపాలనుకున్నవాడు మట్టి
అవుతాడు
విప్లవం అన్నా
మార్పేకదా!
అక్షరాలే వేరు
పిండితార్థం
ఒక్కటే
ఆవేశార్భాట జనితోన్మాదం
ఒకటయితే
జనం గుండె మౌనవిస్ఫోటనం
మరొకటి
సాధించాలనే సమతా
సౌగంధికము ఒకటే
అభివృద్ధి.. అభ్యుదయం.. ఆనందం
అందలం అరటిపండు
కాకూడదు.

– మునిసుందరం

